సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
9705347494
నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

గోవిందా.. గోవిందా..

కొమ్మాది: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేకువ జామున సుప్రభాత, తోమాల సేవ అనంతరం భక్తులకు శ్రీవారి దర్శనాన్ని కల్పించారు. మధ్యాహ్నం నగరానికి చెందిన ఎం. రమేష్ బాబు ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. సాయంత్రం శ్రీవారి ఆలయ ప్రాంగణంలో కీర్తనలు, అన్నమయ్య కీర్తనలు, కోలాటం వంటివి భక్తులకు ఆహ్లాదాన్ని కలిగించాయి.

బీజేపీ జిల్లా లీగల్ సెల్ కోకన్వీనర్‌గా సునీల్

భీమునిపట్నం: విశాఖ జిల్లా బీజేపీ లీగల్‌సెల్ కో కన్వీనర్‌గా భీమిలికి చెందిన న్యాయవాది ముమ్మిడిశెట్టి సునీల్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం విశాఖ పార్టీ కార్యాలయం వద్ద పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు నియామకపత్రాన్ని సునీల్‌కు అందించారు. మాజీ ఎమ్మెల్సీ మాధవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వితరణ

భీమునిపట్నం: ఇక్కడి మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు శనివారం టీచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యులు చెక్క స్కేళ్ల అందించారు. ఇందులో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు సీహెచ్.సింహాచలం మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధాన్ని అందరూ పాటించాలన్న ఉద్దేశంతో చెక్కస్కేళ్లను అందివ్వడం బాగుందన్నారు. టీచర్స్‌హెల్ప్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరగడ రామకృష్ణ, ఉపాధ్యాయులు నయిం అన్సారి, సుజాత కుమారి, అశోక్ పాల్గొన్నారు.

అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీబాసర విద్యాసంస్థల చైర్మన్ రమేష్

తగరపువలస: రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలకు స్థానిక శ్రీబాసర విద్యాసంస్థలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో వాలీబాల్ పోటీలకు శరంతి వివేక్‌వర్ధన్, రాగోలు చరణ్ ఎంపిక కాగా కబడ్డీ పోటీలకు సరగడ గౌతం ఎంపికయ్యాడు. వీరిని విద్యాసంస్థల చైర్మన్ పూడి రమేష్, డిఫెన్స్ ప్రిన్సిపాల్ మహేశ్వరరెడ్డి అభినందించారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని వినతి

పద్మనాభం: మండలంలోని పాండ్రంగి పంచాయతీకి ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఫీల్డ్ అసిస్టెంటు, సీనియర్ మేట్‌లను నియమించాలని ఒకటి వార్డు మెంబర్ మహంతి, అప్పల రమణ డ్వామా పీడీ ఇ.సందీప్‌కు శనివారం ప్రజావేదికలో వినతి పత్రం ఇచ్చారు. పాండ్రంగి పంచాయతీలో ఆరు ఆరు గ్రామాలు ఉన్నాయని ఆ వినతి పత్రంలో తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంటు, సీనియర్ మేట్‌ను నియమించి ఈ గ్రామాల వారికి ఉపాధి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని కోరారు.

శ్రీవారిని దర్శించుకున్న బద్వేల్ సుబ్బారెడ్డి



శ్రీవారి సన్నిధిలో సుబ్బారెడ్డి

కొమ్మాది: రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం టీటీడీ సలహా కమిటీ అధ్యక్షుడు బద్వేల్ సుబ్బారెడ్డి దర్శించుకున్నారు. ముందుగా శ్రీవారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఏఈవో జగన్‌మోహనాచార్యులు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శివ, కిషోర్ పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం



కొత్త మూలకుద్దులో విగ్రహాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కోటిరెడ్డి



అంబేడ్కరు కూడలిలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: వినాయక చవితి రోజున మట్టి వినాయక ప్రతిమలతో పూజలు చేద్దామని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. శనివారం అంబేడ్కరు కూడలి వద్ద ఆయన ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ సభ్యుడు బి.కాంతారావు, శిల్లా కరుణాకరరెడ్డి, జగుపల్లి ప్రసాద్, నమ్మి లక్ష్మణరావు, పందిరి విజయ్ పాల్గొన్నారు. జీవీఎంసీ ఒకటోవార్డు రామన్నపేట సాయిరవీంద్ర పాఠశాలలో కరస్పాండెంట్ బోగెల కృష్ణ, ప్రిన్సిపాల్ వాండ్రాసి సతీష్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమలను గ్రామంలో పంపిణీ చేశారు. భీమిలి మండలం పాత మూలకుద్దులో దివీస్ లేబరేటరీ తరఫున మట్టి విగ్రహాల పంపిణీని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎన్విరాన్‌మెంట్ సైన్స్ ప్రొఫెసర్ టి.భైరాగిరెడ్డి ప్రారంభించారు. 6వేల మట్టి విగ్రహాలను చిప్పాడ, మూలకుద్దు, గుడివాడ పంచాయితీలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వరరావు, విశ్రాంత వీఆర్వో కొయ్య అప్పల సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొత్త మూలకుద్దు రామాలయంలో భీమిలి నీడీ వెల్ఫేర్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కొల్లి కోటిరెడ్డి 400 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. లక్ష్మీపురం జడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు గాడు పైడిరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మట్టి ప్రతిమలను గ్రామంలో పంపిణీ చేశారు. తాటితూరు పంచాయతీలో సర్పంచ్ శిరిగుడి సంతోషి, ఈశ్వరరావు, దుంపల ప్రభాకర్‌చ రవ్వ ఈశ్వరరావు, అప్పలరాజు 600 విగ్రహాలు పంపిణీ చేశారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: భీమిలి మండలం తాటితూరు కూడలిలో 11 రోజులుగా ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల త్రైతసిద్ధాంత సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం నాటి ఊరేగింపుతో ముగిశాయి. శ్రీకృష్ణుని పల్లకి ఊరేగింపును ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. తాటితూరు పంచాయతీలోని కనకలపేట, మహరాజుపేట-పద్మనాభం రహదారి, తాటితూరు కళ్లాలు, తాటితూరు గ్రామంలో అంగరంగ వైభవంగా కోలాటం, బాణసంచాలతో ఊరేగింపు నిర్వహించారు. ప్రబోధానందుని శిష్యులు విశాఖ, నర్సీపట్నం, రాజాం, పాలకొండ తదితర పట్టణాల నుంచి వేలాది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరిగుడి సంతోషి, ఈశ్వరరావు, వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ దాట్ల పెద బాబు, భీమిలి ఎంపీపీ దంతులూరి వాసురాజు, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, ప్రబోధ సేవాసమితి సభ్యులు బోని రావణ అక్షయ్, ప్రసాద్, మీనా, బాలకృష్ణ, ఆదినారాయణ, రమణ, గణేష్, రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్ల పంపిణీ



కోరాడలో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ

పద్మనాభం/తగరపువలస/కొమ్మాది: మండలంలోని కోరాడలో వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు, కోరాడ సర్పంచ్ కోరాడ లక్ష్మణరావు శనివారం కొత్త పింఛన్లు 28 మందికి పంపిణీ చేశారు. భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయతీలో కొత్తగా మంజూరైన పెన్షన్లను శనివారం పంచాయతీ పాలకవర్గం, సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పీతల గంగ శ్రీను, సచివాలయ కన్వీనర్ పలపాల పద్మ, పార్టీ అధ్యక్షుడు ఎం.హరిశంకర్, వార్డు సభ్యులు పి.కొండమ్మ, సచివాలయ కార్యదర్శి దుర్గాదేవి, వెల్ఫేర్ సెక్రటరీ నవీన తదితరులు పాల్గొన్నారు. జీవీఎంసీ 5వ వార్డు బోరవానిపాలెం సచివాలయ పరిధిలో శనివారం 25 మందికి కొత్త పింఛన్లు మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతు అందజేశారు.

ఆదర్శ పాలనలో జగన్ రోల్‌మోడల్



లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

పీఎంపాలెం: అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓ మోడల్‌గా నిలిచారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సంక్షేమ పథకాలు అమల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఏ పథకంలోనూ అవినీతికి చోటులేకుండా నేరుగా లబ్ధిదారులకే చేరడం ఒక్క ఏపీలోనే జరుగుతోందన్నారు. శనివారం ఆరోవార్డులోని పీఎం పాలెంలోని ముస్లింకాలనీ, అశోక్‌నగర్, హెచ్‌బీకాలనీ, తులసీనగర్ పార్కు ప్రాంత్లాల్లో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. వార్డు సభ్యురాలు లక్ష్మీ ప్రియాంక మాట్లాడుతూ సుమారు రూ.50 కోట్లతో వార్డు అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్సీ కనకమహాలక్ష్మి, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సుజాత, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహేష్, 6,7 వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, 6వ వార్డు అధ్యక్షురాలు కె. వరలక్ష్మి, సీనియర్ నాయకుడు గాదె రోశిరెడ్డి, పిల్లా సత్యనారాయణ, పోతిన ప్రసాదు, జామి శివకుమార్,పోతిన సూరిబాబు, వాండ్రాసి రవి, అధికారుల పాల్గొన్నారు.

జగదీశ్వరరావు, సన్యాసిరావులకు ఘన నివాళి



జగదీశ్వరరావు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మధురవాడ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రచార కార్యదర్శి, మధురవాడ పౌర సంక్షేమ సంఘంతో పలు ప్రజా సంఘాల వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లువలస జగదీశ్వరరావు ప్రథమ వర్ధంతిని మధురవాడలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు ఎల్.ఎస్.నాయుడు, అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాశరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.
కమ్యూనిస్ట్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పోతిన కామ్రేడ్ పోతిన సన్యాసిరావు 39వ వర్ధంతిని మధురవాడ సీపీఐ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ నగరా కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సూజాత, క్వారీ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పిల్లా రాంబాబు, వాండ్రాసి రవికుమార్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో గ్రామీణులకు ఎంతో మేలు



రోగి వివరాలుల అడిగి తెలుసుకుంటున్న ఉమావతి

ఆనందపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్షతో గ్రామీణ ప్రాంతాల వారికి వైద్య సేవలు మరింత చేరువవుతున్నాయని ఉమెన్ చైల్డ్ హెల్త్ నోడల్ అధికారి ఉమావతి చెప్పారు. ఆనందపురంలో శనివారం ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి షేక్ సబీనా భాను, సామాజిక ఆరోగ్యాధికారి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడి విగ్రహం ఊరేగింపు



పద్మనాభం: మండలంలోని మద్దిలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని శనివారం పలు గ్రామాల్లో ఊరేగించారు. మద్ది, పద్మనాభం, కృష్ణాపురం గ్రామాల్లో ఈ విగ్రహాన్ని కోలాటాల నడుమ ఊరేగించారు. అనంతరం విగ్రహాన్ని భీమలి మండలం మజ్జివలసలో ఉన్న ఆనందశ్రామానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, త్రైత సిద్ధాంత భగవద్గీత విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు కె.త్రినాథరావు, సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
భీమిలి
9493185214

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఆనందపురం : ప్లాస్టిక్ వంటి పదార్థాలను వినియోగించడం వలన పర్యావరణం కలుషితమవుతోందని ఆనందపురం సీఐ రామచంద్రరావు చెప్పారు. మండలంలోని గంభీరంలో శనివారం ఓఎస్‌జీ ఫౌండేషన్, ఇతర సంస్థల సహకారంతో మట్టి వినియక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రామచంద్రరావు మాట్లాడుతూ అందరూ మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు ప్రయాణికులకు సుమారు 300 మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ దలాయి శివ, ప్రతినిధులు దినేష్, సంతోష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాళ్లకు వినతి

తగరపువలస: తగరపువలస, ఆనందపురంలలోని వెనుకబడిన, దళితవాడల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి 50 సెంట్లు స్థలం, నిర్మాణానికి నిధులు, అనుమతి కోరుతూ భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డిని వినతిపత్రాలు పంపించారు. ఆనందపురంలో జ్యోతీరావుపూలే భవనం, తగరపువలసలో అంబేడ్కరు భవనం నిర్మాణాల గురించి ఈ వినతులు పంపినట్టు తెలిపారు.

బీచ్‌లో బహిరంగ మలవిసర్జనపై జెడ్సీ కన్నెర్ర

తగరపువలస: భీమిలి బీచ్‌లో శనివారం ఉదయం ఇద్దరు బహిరంగ మలవిసర్జన చేయడంతో జెడ్సీ బి.రాము వెంటాడి పట్టుకున్నారు. వీరిని భీమిలి పోలీసులకు అప్పగించారు. పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉండే భీమిలి బీచ్‌ను బహిరంగ మలవిసర్జన పేరుతో కలుషితం చేయడాన్ని ఆయన మండిపడ్డారు. ఇకపై నిఘా ఉంచి ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూస్తామని జెడ్సీ హెచ్చరించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పోస్టర్ ఆవిష్కరణ

పద్మనాభం: పద్మనాభంలో శనివారం ఉపాధి హామీ పథకం ప్రజావేదికలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు జగనన్న ఆరోగ్య ఆరోగ్య సురక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి పెద్ద పీట వేసిందన్నారు.

పలు చోట్ల స్పీడ్‌బ్రేకర్ల ఏర్పాటు



ఎర్రమట్టి దిబ్బల సమీపంలో డబుల్ స్పీడ్‌బ్రేకర్లు వేస్తున్న దృశ్యం

తగరపువలస: భీమిలి-విశాఖ బీచ్‌రోడ్డులో ప్రమాదాల నివారణకు గాను ట్రాఫిక్ ఎస్ఐ చింతలపూడి చిరంజీవి ఆధ్వర్యంలో శుక్ర, శనివారాలలో పలుచోట్ల స్పీడ్‌బ్రేకర్ల నిర్మాణాలు చేపట్టారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న మార్లిన్ క్లే హోటల్, కె.నరగపాలెం, చేపలుప్పాడ కూడలిలో జీవీఎంసీ సహకారంలో వీటిని నిర్మించినట్టు ఎస్ఐ తెలిపారు.

రూ.3.50 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో పాఠశాల అభివృద్ధి



రాయిప్పాలెం పాఠశాల్లో అధికారుల భేటీ

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ రెండోవార్డు మామిడిపాలెంలో రూ.3.50 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో పాఠశాలను అభివృద్ధి చేయనున్నారు. గతంలో రాయిప్పాలెం జీవీఎంసీ హైస్కూల్‌కు ఈ నిధులు మంజూరు కాగా స్థలాభావంతో పనులు ముందుకు సాగలేదు. దీంతో ఆ నిధులను మామిడిపాలెం స్కూల్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ మేరకు మామిడిపాలెంలో శనివారం స్మార్ట్ సిటీ ఈఈ సుధాకర్, డీఈ ప్రసాద్, జెడ్సీ బి.రాము, వైఎస్సార్ సీపీ వార్డు ఇంచార్జ్ శిల్లా కరుణాకరరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గణపతి నవరాత్రి ఉత్సవాలకు సిద్ధం



లక్ష్మీటవర్స్ కమ్యూనిటీలో ఉత్సవ రాట ఏర్పాటు చేస్తున్న మహిళలు



మట్టి గణపతి విగ్రహాలు అందజేస్తున్న సంధ్యారాణి

మధురవాడ: ఆది దేవుని నవరాత్రి ఉత్సవాలకు మధురవాడలోని కాలనీలు, గ్రామాలు, అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు సిద్ధమవుతున్నాయి. శనివారం మధురవాడ శివశక్తినగర్‌లో లక్ష్మీటవర్స్ కమ్యూనిటీలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు మూహూర్తపు రాట వేశారు. ఇందులో భాగంగా ఇక్కడ వివిధ బ్లాకుల్లో ఉన్న 300 ఇళ్లకు వెళ్లి బొట్టు పెట్టి రెండు రోజులుగా మహిళలు ఉత్సవానికి ఆహ్వానాలు పలికారు.

శనివారం సంప్రదాయబద్ధంగా మేళతాళాలతో ఉత్సవ రాట వేశారు. అసోసియేషన్, ఉత్సవ కమిటీ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఆర్‌జీకే కాలనీ, వాంబేకాలనీ తదితర చోట్ల కూడా ఉత్సవ రాటలు ఏర్పాటు చేశారు.

మట్టి గణపతి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

మధురవాడ: పర్యావరణ హిత మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని వైఎస్సార్‌టీయూ రాష్ట్ర మహిళా కార్యదర్శి జి. సంధ్యారాణి చెప్పారు. మధురవాడ వాంబేకాలనీ సునీల్ శర్మకాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె విద్యార్థులకు, ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే నేషనల్ గ్రీన్ కార్ప్స్ యూనిట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు ప్రయోజనాలపై అవగాహన సదస్సు, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. గీతాదేవి, ఎన్జీసీ కో ఆర్డినేటర్ ఉమా మహేశ్వరి, శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



ఉత్సవాలు ప్రారంభిస్తున్న నగర మేయర్ హరివెంకట కుమారి

మధురవాడ : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తోందని మేయర్ జి. హరివెంకట కుమారి చెప్పారు. జీవీఎంసీ 5వ వార్డు మధురవాడ వైఎస్సార్ కాలనీ వద్ద గల విశ్వకర్మ ఆలయంలో మధురవాడ శ్రీ విశ్వకర్మ భగవాన్ కార్పెంటరీ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించే శ్రీ భగవాన్ విశ్వకర్మ జయింతి యజ్ఞ పూజ మహోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ లక్కోజు ఓంకార్ ఆచార్య సిద్ధాంతి ఆధ్వర్యంలో దంపతులతో పూజలు చేయించారు. ఆదివారం హోమం ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం 12గంటలు నుంచి అన్నప్రసాద వితరణ జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో కార్పెంటరీ కళాకారుల సంక్షేమ సేవా సంఘం చైర్మన్ గిడిజాల పార్వతీశం, అధ్యక్షుడు కురుమోజు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి మండా రమేష్, కోశాధికారి గోలి సతీష్ కుమార్, వైస్ చైర్మన్ శ్రీమంతుల వీరాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ తాడివాడ సత్తిబాబు, కార్యవర్గ సభ్యులు కొత్తల శ్రీను, శంబాన గౌరి, కొమ్మోజు చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ప్రజావేదిక

పద్మనాభం: మండలంలోని 22 పంచాయతీల్లో 2022 ఏప్రిల్ ఒకటి నుంచి 2023 మార్చి 31 వరకు ఉపాధి హామీ పథకంతో పాటు పలు శాఖల ద్వారా రూ.12 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులపై శనివారం ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ శాఖ ద్వారా ఈ నిధులతో పనులు చేపట్టారు. వీటిపై నిర్వహించిన సామాజిక తనిఖీలో గుర్తించిన లోపాలను ప్రజావేదికలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీవో ఇ.సందీప్, అడిషనల్ పీడీ రోజా కుమారి, ఉపాధి హామీ పథకం విజిలెన్సు ఆఫీసర్ నిర్మలాదేవి, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్, ఏపీవో వరలక్ష్మి పాల్గొన్నారు.

ఓజోన్ పొరను కాపాడుకోవాలి



ప్రదర్శన నిర్వహిస్తున్న ఛాత్రోపాధ్యాయులు

భీమునిపట్నం: సూర్యుడి నుంచి నేరుగా వచ్చే అతినీల లోహిత కిరణాలు భూమిమీద పడడం వల్లల కలిగే నష్టాన్ని నివారించే ఓజోన్ పొర దెబ్బతినకుండా కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా విద్య శిక్షణ సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ అన్నారు. శనివారం డైట్ వద్ద ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాను రాను వాతావరణంలో కలుగుతున్న మార్పులవల్ల ఓజోన్ పొర దెబ్బతింటోందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, మాధవి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

స్పోర్ట్స్ థీమ్ పార్కుకు శంకుస్థాపన



స్పోర్ట్స్ థీమ్ పార్కుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మధురవాడ: స్పోర్ట్స్ థీమ్ పార్కుతో మధురవాడ ప్రాంత క్రీడాకారులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెప్పారు. శనివారం జీవీఎంసీ 6వ వార్డు మధురవాడ సాయిప్రియ లే అవుట్ బక్కన్నపాలెంలో రూ.1.95 లక్షలతో నిర్మించనున్న స్పోర్ట్స్ థీమ్ పార్కుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఈ పార్కు పనులు 2 నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో 6వ వార్డు కార్పొరేటర్ డాక్టర్. ముత్తంశెట్టి ప్రియాంక, వైఎస్సార్‌సీపీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సుజాత, వార్డు అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షుడు డాక్టర్ గాదే రోశిరెడ్డి, పోతిన మూర్తి బాబు, పోతిన శివ, పిల్లా సత్యన్నారాయణ, సంజీవ్ జెడ్సీ కనకమహాలక్ష్మి, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కొమ్మాది: జీవులన్నింటి మధ్యన పరస్పర సంబంధం ఉంటుందని, వీటిలో ఏ జీవికి హాని కలిగినా దాని ప్రభావం మొత్తం జీవావరణంపై పడుతుందని శాస్త్రవేత్త శ్రీనివాస్ అన్నారు. స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ, అడవులు పలు అంశాలపై పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కీర్తి, ఉపాధ్యాయులు జి.నరసయ్య, గరిమెళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమిలి
9912220753
Office mail : sakshiadvtvsp@gmail.com